# క్షమించు మిత్రమా!

**-తాటికోల పద్మావతి**

ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరిన సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రాజమండ్రి చేరేసరికి మూడు గంటలైంది. గంట ఆలస్యం అన్నారంతా. సెప్టెంబర్‌లో కూడా ఎండలు బాగానే కాస్తున్నాయి. రైలు దిగి కర్రల సంచీ చేతిలో పట్టుకొని ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ ఆకలి, నీరసాన్ని వెంటబెట్టుకుని స్టేషన్ బయటికొచ్చాడు సుబ్రహ్మణ్యం.

ఆటో కావాలా... అంటూ నలుగురైదుగురు వెంటబడ్డారు. సాదాసీదాగా ఉన్న మధ్యరకం మనిషిని చూడగానే ఈయన ఆటో ఏం ఎక్కుతాడులే అనుకొని వెనక్కు తిరిగారు కొందరు.

వాళ్ళవైపు చూడకుండా అడుగులు ముందుకు వేసుకుంటూ స్టేషన్ బయటికొచ్చాడు. ఎండ మండుతోంది. గమ్యం దూరం. నడవడం కష్టం. రిక్షా పిలిచాడు. పాతిక డిమాండ్ చేశాడు రిక్షా వాలా. ముప్పై ఇస్తే వస్తా నన్నాడు ఆటోవాలా. వాళ్ళిద్దరినీ కాదని మెల్లగా నడుచుకుంటూ సెంటర్ వరకూ వచ్చి సర్వీస్ ఆటో ఎక్కాడు.

ఐదు రూపాయలిచ్చి చక్రపాణి ఇంటి ముందు దిగాడు. అది మూడంత స్థుల భవం. నేమ్ ప్లేట్‌లో చక్రపాణి, బి.ఎ., ఎల్.ఎల్.బి., అడ్వకేట్ అని వ్రాసి వుంది. ఇంటి ముందున్న వాచ్ మాన్ ఎవరు కావాలని ప్రశ్నించాడు. లోపలున్న కుక్క మొరగడం ప్రారంభించింది.

## పసిడి మనస్సు

పిల్లలను కొట్టవద్దు
కోపించి తిట్టవద్దు
క్రోధమస్సలు చూపవద్దు
ఆ పసి వయస్సు - ముద్దులకే ముద్దు
పసిడి మనస్సు పాల మనస్సు
వయస్సు తేడలెరుగని దైవమనస్సు
యివ్వరాదు పిల్లలకు అలుసు
మంచి నడవడిక నేర్పితే సాధించగలరు యశస్సు
పసి మనస్సు పూలకంటే సున్నితం
అందాల వయస్సే నవనీతం
మరువగలరు క్షణంలో గతం
విడవబోరు పట్టిన పంతం
తేనెల పలుకుల చిన్నారులు
బోసినవ్వుల పొన్నారులు
కాగలరు రేపటి నేతలు
తరించగలరు వీరితో ముందటి తరాలు
శాంతి సౌభాగ్యమే కావాలి
సుందర స్వప్నాలే నిజమవ్వాలి
లోకాన కీర్తిచంద్రికలు వెలగాలి
పిల్లలతో భువి స్వర్గమై విలసిల్లాలి

**-లింగర్‌కర్ దయానంద్**

మీ మిత్రుడు సుబ్రహ్మణ్యం వచ్చాడని చక్రపాణితో చెప్పమన్నాడు. లోపలికి వెళ్ళిన వాచ్‌మెన్ పావుగంట తర్వాత బయటకు వచ్చి, పిలుస్తున్నారంటూ చెప్పాడు.

చాలాకాలం తర్వాత స్నేహితుడిని చూస్తున్నానన్న ఆనందంతో, చిరునవ్వుతో లోపలికి వెళ్ళాడు. అంత పెద్ద గదిలో అంతా ఏసీ. ఖరీదైన కుర్చీలో కూర్చుని ఉన్నాడు చక్రపాణి. ఎదురుగా పదిమంది వరకు క్లయింట్స్ ఉన్నారు. వాళ్ళందరి ముందూ సుబ్రహ్మణ్యం అర్భకుడిలా కనిపించాడు. ఫైల్ చదువుతున్న చక్రపాణి ఐదు నిమిషాల తరువాత గాని సుబ్రహ్మణ్యంను చూడలేదు.

నగం తలనెరిసిన జుట్టు. ఇస్త్రీ కూడా లేని ప్యాంట్, షర్ట్. చేతిలో కర్రల సంచి. దిగువ మధ్య తరగతి ఆహార్యంలో ఉన్న సుబ్రహ్మణ్యాన్ని తన మిత్రుడిగా చెప్పుకోవడానికి గిల్టీగా ఫీలవుతున్నాడు.

కూర్చోమంటూ కుర్చీ చూపించాడు. "ఇదేనా రావడం? ఈ ఊర్లో ఎవరైనా బంధువులున్నారా?" అని పలకరించాడు.

"నిన్ను చూసి చాలా కాలమైంది గదా. చూసినట్టు ఉంటుందని వచ్చాను. బాగా సంపాదించా వనుకుంటాను. ఇల్లు చూస్తుంటేనే తెలుస్తోంది.పిల్లలేం చేస్తున్నారు. మా చెల్లాయి బాగుందా" అడిగాడు సుబ్రహ్మణ్యం.

"పెద్దవాడు అమెరికాలో మెడిసిన్ చదువుతున్నాడు. చిన్నవాడు ఇంజనీరింగ్‌లో చేరాడు.

మీ చెల్లెలు నిక్షేపంలా ఉంది" అని బదులిచ్చాడు చక్రపాణి.

"అదృష్టవంతుడివి. నీకిద్దరూ మగపిల్లలే. మంచి చదువులు చదివిస్తున్నావు. నేను పెద్దమ్మాయి పెళ్ళి చేశాను. ఇచ్చిన కట్నం చాల్లేదంటూ వేధింపులు మొదలెట్టాడు అల్లుడు. చిన్నమ్మాయికి సంబంధాలు చూస్తున్నాను. కట్నమే పెద్ద సమస్యగా తయారైంది" అంటూ తన కష్టాలన్నీ మిత్రుడికి ఏకరువు పెట్టాడు.

చక్రపాణికి ఎవరివల్లనైనా లాభం ఉంటేనే స్నేహం గాని, బంధుత్వం గాని కలుపుకుంటాడు. ఎందుకూ పనికిరాని వాళ్ళని ఆమడ దూరంలో ఉంచుతాడు. చిన్నప్పుడు ఇద్దరూ ఒకే స్కూల్లో కలిసి చదివారు. డబ్బున్న వాళ్ల పిల్లలతోనే చక్రపాణి స్నేహం. సుబ్రహ్మణ్యం చక్రపాణికి నోట్సు వ్రాసిచ్చేవాడు. చక్రపాణికి లెక్కలంటే భయం. రోజూ సుబ్రహ్మణ్యంతో చెప్పించుకునేవాడు. డిగ్రీ వరకు కలిసే చదివారు. సుబ్రహ్మణ్యం గుమస్తాగిరిలో సెటిలైపోగా, చక్రపాణి లా పూర్తిచేసి న్యాయవాదిగా స్థిరపడ్డాడు.

ప్యూన్ చేత రెండు కప్పుల కాఫీ తెప్పించాడు. సుబ్రహ్మణ్యం వాటిని చప్పరిస్తూ అన్ని కబుర్లూ చెప్పాడు. మధ్యలో ఊకొడుతూనే కేసు ఫైళ్ళు తిరగేస్తున్నాడు చక్రపాణి.

"చెల్లాయి, పిల్లల్ని చూసి చాలా కాలమైంది" అన్నాడు సుబ్రహ్మణ్యం.

"నిన్ననే పెళ్ళికి వైజాగ్ వెళ్లారు. నేనూ ఆరు గంటల ట్రెయిన్‌కి వెళ్ళాలి. అర్జంటు కేసుల ఫైళ్లు తిరగేస్తున్నా" అంటూ చేతికున్న వాచీ వైపు చూశాడు.

అంత దూరం నుంచి ఎంతో ఆశగా వచ్చిన సుబ్రహ్మణ్యం ఆశ నిరాశయింది. ఈ పూట భోజనానికి ఉండమనలేదు. పొద్దుటి నుంచి కడుపులో ఆహారం లేదు. నీరసంగా ఉంది.

ఫోన్ రిసీవ్ చేసుకుంటూ కుర్చీలో నుంచి లేచాడు చక్రపాణి. "సారీరా, నేను అర్జంటుగా వెళ్ళాలి. ఈసారి వచ్చినప్పుడు తప్పకుండా కలు. మీ ఆవిడను కూడా తీసుకునిరా. రెండు రోజులుండవచ్చు" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

సుబ్రహ్మణ్యానికి ఏమి చేయాలో తోచలేదు. టైం బాగాలేదనుకుంటూ బాధగా గదిలో నుంచి బయటికొచ్చాడు. టీ దుకాణం దగ్గర ఏదన్నా తింటే బాగుండుననిపించింది. చేతిలో సంచి లేదు. చక్రపాణి ఇంట్లోనే మరచిపోయి ఉంటానని వెనక్కి తిరిగి వెళ్ళాడు. వాచ్‌మెన్‌తో విషయం చెప్పగా లోపలికి అనుమతించాడు.

హాల్లోకి అడుగుపెట్టబోయాడు. లోపల నుంచి మాటలు వినిపిస్తున్నాయి.

"ఎవరండీ ఇందాక వచ్చింది" అని అడుగుతోంది

## ఓన్నత్యం

**ఓ** స్త్రీ!
నీకు నేను ప్రణమిల్లుతున్నాను
ఎందుకంటే
నువ్వు తొలుత తల్లివి
తర్వాతే ఇంకేమైనా
  నిన్ను తల్లిని చేసింది
  నీ దేహం
  నేను కావాలనుకున్నా
  తల్లిని కాలేను
ఓ స్త్రీ!
ఎందుకంటే నేను పురుషుణ్ణి
నేను కేవలం భోగిని
  నిజమైన అర్థంలో
  రచయిత్రివే కాక
  కవయిత్రివి కూడా
ఓ స్త్రీ!
నేను రచయితనన్నది
ఒట్టి మిథ్య, బడాయి మాత్రమే.
నేను తలకిందులుగా తపస్సు చేసినా
నీకంటే ఉన్నతుణ్ణి కాలేను
  ఓ స్త్రీ!
  నేను ఈ లోకంలోకి రావాలంటే
  అవసరమౌతుంది నీ దేహం.
  ఆత్మజుడు
  ఉన్నతుడు కాలేడు
  ఎన్నటికీ
  ఆత్మ కంటే!

హిందీ మూలం: రామకుమార్ ఆత్రేయ్
డా॥ వెన్నా వల్లభరావు

చక్రపాణి భార్య.

"గుంటూరు సుబ్రహ్మణ్యం అని చెబుతుంటానే. ఇదివరకు ఇంటికి వస్తూ పోతూ ఉండేవాళ్ళు. చాలా కాలమైందట, చూసిపోదామని వచ్చాడు. పరిస్థితులు బాగాలేవంటూ చెప్పుకొచ్చాడు. ఏదైనా సహాయం చేస్తాననుకొని ఉంటాడు. ఇట్లాంటి వాళ్ళందరికీ దానధర్మాలు చేస్తూ పోతే రేపు మనం కూడా వాళ్ళ జాబితాలో చేరాల్సిందే. అందుకే అర్జెంటుగా ఊరెళ్ళ న్నట్టు అబద్ధం ఆడాను. లేకపోతే ఇక్కడే మకాం వేసే టట్లున్నాడు" అని చెబుతున్నాడు చక్రపాణి.

ఆ మాటలు విన్న సుబ్రహ్మణ్యంకు లోపలికి వెళ్ళబుద్ధి కాలేదు. ఆ సంచీలో ఓ జత బట్టలు తప్ప మరేమీ లేవు. వాటిమీద ఆశ వదులుకుని బయటి కొచ్చాడు. స్నేహితుల్లో ఇలాంటి వాళ్ళు కూడా ఉంటారా అనిపించింది. డబ్బుకు ఇచ్చిన విలువ స్నేహానికి ఇవ్వలేకపోయాడు. దానికి తన పేదరికమే కారణం. చక్రపాణి మాటలు మరింత బాధను కలిగించాయి. వాచీ వంక చూసుకున్నాడు. రైలు సమయం కూడా మించిపోయింది. ఆలోచనలు అంతరంగాన్ని తొలి చేస్తుంటే నడకకు అలవాటుపడ్డ కాళ్ళు గోదావరి గట్టుదాకా లాక్కొచ్చాయి.

అలసిన శరీరం విశ్రాంతిని కోరుకుంటోంది. పార్కులోని బెంచీ మీద కూర్చున్నాడు. నదిమీద నుంచి వస్తోన్న చల్లగాలి ఆకలిని చల్లార్చలేకపోయినా శరీరాన్ని సేదతీరుస్తోంది. పక్కనే బండిమీద ఉన్న బఠాణీ మసాలా కొని తింటూ కూర్చున్నాడు. మరో గంట ఇక్కడే గడిపితే తొమ్మిది గంటల రైలెక్కవచ్చు అని మనసుకు సర్దిచెప్పుకున్నాడు.

సూర్యుడు పడమటి కనుమల్లోకి వెళ్ళి చాలా సేపయింది. చీకట్లు ముసుకుంటున్నాయి. పార్కులో లైట్లు వెలిగాయి. చెట్ల ఆకారంలో ఉన్న లైట్లు ఫౌంటెయిన్స్‌గా అందంగా కనిపిస్తున్నాయి. పుష్కర శోభ ఇంకా తగ్గలేదు.

నాలుగేళ్ళ పాప చెయ్యి పట్టుకొని నడిచి వస్తున్నాడో వ్యక్తి. చీకట్లో ఎవరో అనుకున్నాడు. ఆ పాప పరిగెత్తుతూ కింద పడిపోయింది. అక్కడే ఉన్న సుబ్రహ్మణ్యం పాపను పైకి లేవదీశాడు. నాలుగు అడుగుల వెనుకబడిన రంగనాథం పాప పడగానే గబగబా వచ్చాడు.

ఒక్క నిమిషం సుబ్రహ్మణ్యంను చూసి ఆశ్చర్య పోయాడు. ఇక్కడ నువ్వు ప్రత్యక్షమవడమేమిటంటూ ఆశ్చర్యపోయాడు.

"ఎన్నేళ్ళయింది నిన్ను చూసి. మళ్ళీ మనం ఇలా కలుసుకుంటామనుకోలేదు. ఎక్కడుంటున్నావు? ఏం చేస్తున్నావు? రా ఇలా ఈ బెంచీ మీద కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ ఇద్దరూ చతికిలబడ్డారు.

కుశల ప్రశ్నలయ్యాయి. సంసారం బాధ్యతలు, బరువులు అన్నీ ఒకరికొకరు ఏకరువు పెట్టుకున్నారు. మనసు విప్పి మాట్లాడుకున్నారు. అక్కడికి ఎందుకు వచ్చిందీ, ఏమి జరిగిందీ తెలుసుకున్నాక రంగనాథం

## జ్వాలాదీపం

వెన్నెల వెచ్చగా తాకితే
కరిగిపోయే వెన్నముద్దే కాదు
హృదయం-!
బాధల అగ్నిగోళం బ్రద్దలైతే
అదే హృదయం
జ్వాలా జ్వలిత దీపం!!

తికినంత కాలం
సూటిపోటి మాటలతో
చంపేస్తారు!
మరణించిన తర్వాత
సానుభూతి వాక్యాలలో
ముంచేస్తారు!!

పల్లెటూరు-
పచ్చగడ్డి పరకలు తిని
పవిత్రమైన పాలిస్తున్న గంగి ఆవు!
పట్టణం-
పవిత్రమైన పాలు త్రాగి
పెత్తనం చెలాయిస్తున్న పెద్దమనిషి!!

-సి. కామేశ్వరరావు

గుండె చెరువైంది.

"చక్రపాణి ఇంతగా అవమానించాడా? స్నేహానికి కూడా అంతరాలు లెక్కించాడా? పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు. మా ఇల్లు ఇక్కడికి దగ్గరే. పద పోదాం" అంటూ బయలుదేరాడు.

బ్రిడ్జి డౌన్‌లోనే రంగనాథం ఇల్లు. డిగ్రీలో విడిపోయారు. ఆ తర్వాత దారిలో కనిపిస్తే పలకరించుకోవడం తప్ప రాకపోకలేమీ లేవు. రంగనాథం పోస్ట్‌మేన్‌గా రిటైరయ్యాడు.

ఒక చిన్న సందులో నుంచి వెళ్ళారు. పెంకుటి వసారా. ఇంటి ముందు పెద్ద జామచెట్టు తప్ప మరేమీ లేవు.

"సావిత్రీ" అంటూ భార్యను కేకేశాడు రంగనాథం.

పెళ్ళిలో చూడడమే. మళ్ళీ కలవలేదు.

"మా మిత్రుడు సుబ్రహ్మణ్యం. ఈ పూట ఇక్కడే ఉంటాడు. వంట చెయ్యి. ఇద్దరం కలిసి భోజనం చేస్తాం" అన్నాడు.

అలాగేనంటూ లోపలికి వెళ్ళి చెరో కప్పు కాఫీ తెచ్చి ఇచ్చింది. ఇంట్లో పెద్ద సామానేమీ లేదు. ఓ మూలగా చిన్న బ్లాక్ అండ్ వైట్ టీవీ ఉంది.

రాత్రి భోజనాల దగ్గర పనసపొట్టు కూర చూడగానే నోరూరింది సుబ్రహ్మణ్యానికి. మజ్జిగ పులుసు. మెంతావకాయ. కడుపునిండా తృప్తిగా తిన్నాడు.

పది గంటలు కావస్తుండగా వచ్చింది రంగనాథం పెద్ద కూతురు. పాప అప్పటికే నిద్రపోయింది.

"అమ్మాయి ఇక్కడే ఉంటుందా? అల్లుడు ఏం చేస్తుంటాడు?"

సుబ్రహ్మణ్యం ప్రశ్నలకు రంగనాథం జవాబివ్వలేదు. బయట జామచెట్టు కింద మంచం వేసుకుని కూర్చున్నారు.

"రిటైరయ్యాక ఇచ్చిన డబ్బేం చేశావు. ఎక్కడైనా ఇల్లు కొన్నావా? బ్యాంక్‌లో వేశావా?"

"ఇల్లు కొనలేకపోయాను. అలా అని బ్యాంకులో కూడా వెయ్యలేదు. కొడుకు ఉద్యోగానికి ఖర్చుపెట్టాను. ప్రేమించి పెళ్ళిచేసుకుని మోసపోయి బిడ్డతో తిరిగొచ్చింది పెద్ద కూతురు. కనగానే సరిపోదు, మాకో దారి చూపించాలంటూ నిలదీసిన కొడుకు. తండ్రిగా బాధ్యత నెరవేర్చాను. ఉద్యోగం రాగానే అదే ఆఫీసులో పనిచేసే అమ్మాయిని పెళ్ళిచేసుకుని స్థిరపడ్డాడు. తిన్నారా, లేరా అని కూడా ఫోన్ చేయడు. వచ్చే పెన్షన్‌తో ఇల్లు గడుపుకోమంటాడు. నా బాధలన్నీ చెపితే నీకు నిద్రలేకుండా పోతుంది. సమస్యలకు అలవాటుపడిపోయాను. చాలా పొద్దుపోయింది, పడుకుందాం" అన్నాడు రంగనాథం.

తలకి మించి సమస్యలతో సతమతమవుతున్న రంగనాథాన్ని చూస్తుంటే బాధగా ఉంది. కష్టసుఖాలు చెప్పుకోవడంతో ఇద్దరి మనసులు కొంత తేలికపడ్డాయి.

"నాకు ఇంకో కొడుకు ఉంటే నీ కూతుర్ని కట్నం లేకుండా చేసుకునేవాడిని" అన్నాడు రంగనాథం.

"మాటవరసకైనా ఆ మాటన్నావు. అంతే చాలు. మనం బంధువులుగా కన్నా స్నేహితులుగా ఉండడమే

## ఎన్‌కౌంటర్

దమైన ముఖాలు
ఆసిడ్ దాడులకు ఆర్బిట్‌లు అవకూడదు
ఆకతాయిల ఆసిడ్ బెదిరింపులు
అందాన్ని సొంతం చేసుకోవడానికి ఆస్పదం
కాకూడదు.

ఒక్క మనోహర్ తప్పించుకున్నాడు
ముగ్గురు మనోహర్‌లు తనువు చాలించారు
ఎన్‌కౌంటర్ కూడ ఆసిడ్ దాడిలాంటిదే
దీన్ని కుక్క కాటుకు చెప్పుదెబ్బలా భావిద్దామా?

ఈ దేశంలో ఆమ్లం ఆయుధం అయ్యింది
ఆత్మాహుతి దళాల వారికి ఆసరాగా నిలిచింది
ఇక మీదట చేతిలోనే ఆమ్లాన్నే కాదు
యువ శరీరాల్లోని పైత్య రసాన్ని కూడా నిర్వీర్యం
చేయాలి

కొందరు నాయకులకు బుల్లెట్ ప్రూఫ్‌లున్నట్లు
కాలేజి ఆడపిల్లలకు ఆసిడ్ ప్రూఫ్
లెందుకుండకూడదు?
ఆమ్లం దాడికి అసలు కారణం తెలుసుకుందాం
నిజప్రేమను ఆమ్లంలా ఆత్మీయంగా వర్షిద్దాం

ఆసిడ్‌లు చల్లుకొనే ఆధునిక క్రూర హోళి
ఆచరణను అందరూ బహిష్కరించాల్సిందే
పెరుగుతున్న ప్రేమ తీవ్రవాదాన్ని
ప్రతిరోజు తప్పక 'ఎన్‌కౌంటర్' చెయ్యాల్సిందే

-వి. సంతోష్

మంచిది. పెళ్ళి కాకపోతే ఉద్యోగం చేసుకుని బ్రతుకుతుంది. పెళ్ళే జీవితం కాదు కదా.”

ఇలాంటి కబుర్లు, కలత నిద్రతోనే తెల్లారిపోయింది.

రెండు రోజులు ఉండమన్నా వినలేదు సుబ్రహ్మణ్యం. మరోసారి వస్తాలే అంటూ బయలు దేరాడు. వేకువనే రైలు ఉండడంతో కాఫీ కూడా తాగకుండానే స్టేషన్‌కు చేరుకున్నాడు.

ట్రైన్ గంట లేటన్నారు. రైల్వే స్టేషన్‌లో అన్నీ ఖరీదే. స్టేషన్ బయట చిన్న టీ స్టాల్ ఉంది. అక్కడ నిలబడి చాలామంది ఇడ్లీ తింటున్నారు. వారిలో చేరాడు సుబ్రహ్మణ్యం కూడా. అలా రోడ్డువెపు చూస్తూ తింటున్నాడు. ఎదురుగా ఒక చిన్న కారు. ఇటువైపు నుంచి ఆర్టీసి బస్సు వస్తోంది. మధ్యలో ఆటో. కుడివైపు రాబోయి, ఎడమ వైపుకి తిరగడంతో బస్సు చిన్నకారుని ఢీకొంది. ఛళ్ళున అద్దాలు పగిలిపోయాయి. ట్రాఫిక్ జామయింది.

బస్సులో నుంచి డ్రైవర్, కండక్టర్ దిగారు. ప్రయాణీకులంతా వారిని అనుసరించారు.

దగ్గరికెళ్ళిన సుబ్రహ్మణ్యం ఆ దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. కారు స్టీరింగ్ మీద పడిపోయిన చక్రపాణిని చూడగానే శిలాప్రతిమయ్యాడు. చేతిలోని టీకప్పును దూరంగా విసిరేసి ఒక్కుదుటన చక్రపాణిని చేరుకున్నాడు. తలకి గాయమైంది. ఒకపక్క నుంచి రక్తం కారుతోంది. అక్కడికి చేరుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. తాను చక్రపాణి మిత్రుడినని చెప్పాడు. నలుగురి సాయంతో ఆస్పత్రికి తీసుకెళ్ళాడు. రక్తం ఎక్కించాలన్నారు. రక్తం ఇవ్వడానికి సుబ్రహ్మణ్యం ముందుకొచ్చాడు. బ్లడ్ గ్రూప్ సరిపోయింది.

చక్రపాణికి రక్తం ఎక్కించారు. ఇంజక్షన్ చేయడంతో మత్తుగా పడుకొన్నాడు.

కేసు వివరాలు రాసుకుంటున్న పోలీసులు, అక్కడ దొరికిన చక్రపాణి సెల్ నుంచి ఇంటికి ఫోన్‌చేసి విషయం చెప్పారు. ఆగమేఘాల మీద ఆస్పత్రికొచ్చారు చక్రపాణి భార్యా, పిల్లలు.

“కేసు విచారణ నిమిత్తం విశాఖ బయలుదేరాడని, ఇంతలో ఈ ఘోరం జరిగిందంటూ బావురుమంది. సమయానికి ఆస్పత్రికి చేర్చబట్టి సరిపోయింది. లేకపోతే'' అంటూ నోట్లో గుడ్డ కుక్కుకుని కుమిలిపోయింది.

రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చాడు చక్రపాణి. జరిగింది గుర్తుకు తెచ్చుకోవడానికి అన్నట్టు పరిసరాలన్నీ పరికిస్తూ మౌనంగా ఉండిపోయాడు. భార్య వైపు చూసి కన్నీరు పెట్టుకున్నాడు. కదలలేకపోయాడు.

పోలీసులు వచ్చి కేసు వివరాలు రాసుకుని వెళ్ళిపోయారు.

“ఈయన వల్లే మీ ప్రాణాలు దక్కాయ”ంటూ చూపిన సుబ్రహ్మణ్యాన్ని చూసి చలించిపోయాడు. అవమాన భారంతో తల దించుకున్నాడు. క్షమించమన్నట్టు తనలో తానే గొణుక్కున్నాడు. ఏదో చెప్పబోతుంటే వారించాడు సుబ్రహ్మణ్యం. “ముందు విశ్రాంతి తీసుకో” అంటూ అనునయించాడు.

సాయంత్రమే డిశ్చార్జి చేశారు. బలవంతం చేయ డంతో సుబ్రహ్మణ్యం కూడా వారితో పాటే వెళ్ళాడు.

“నేను డబ్బుకి ఇచ్చిన విలువ కంటే నువ్వు స్నేహానికి ఇచ్చిన విలువ ఎంత గొప్పదో తెలుసా! నేను మానవత్వాన్ని మరచిపోయి చాలా కాలమైంది. నువ్వు మళ్ళీ గుర్తుచేశావు. స్నేహ బంధానికి అంతస్తులు అవరోధాలు కాకూడదు. నాకన్నా నువ్వు గొప్పవాడివి. మిత్రమా క్షమిస్తావు కదూ” అంటూ సుబ్రహ్మణ్యంని గుండెలకు హత్తుకున్నాడు చక్రపాణి.

“మనలో మనకు క్షమాపణలా! సమయానికి చూశాను గాబట్టి తక్షణమే స్పందించాను. నీ స్థానంలో ఎవరున్నా అదే చేసేవాడిని. హాయిగా రెస్ట్ తీసుకో. ట్రెయిన్‌కు టైమౌతోంది'' అంటూ వడివడిగా బయలుదేరాడు సుబ్రహ్మణ్యం.

ఇంటికొచ్చిన భర్తను ద్వారా జరిగినదంతా తెలుసుకుంది సుబ్రహ్మణ్యం భార్య. “మీ మిత్రుడిని ప్రమాదం నుంచి కాపాడారు, మీరు వెళ్ళిన వేళ మంచిదే” అంది. ■

## స్మరణ

త దయ కురిపిస్తున్నందుకు
నీకేం ఇవ్వగలను?
అన్నీ–అన్నీ
నువ్విచ్చినవే కదా ప్రభూ!
అందుకే
సర్వసర్వం
నీకర్పించేస్తున్నాను–
నీ స్మరణ తప్ప!

–గోవిందరాజు రామకృష్ణారావు